
Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.60.7
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(4), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వచన కవిత్వం

-డా॥ సంగి రమేష్
ప్రిన్సిపాల్
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
మహేశ్వరం – జి. రంగారెడ్డి
తెలంగాణ.

మిగిలిన మూడు తెలుగు ప్రాంతాల నుంచి విడివడి సుమారు 1700 సంవత్సరాల పాటు తెలంగాణ ఒక స్వతంత్ర రాజ్యంగా వెలుగొందింది. ఇందువల్ల రూపొందిన సంస్కృతి, భాష, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల వల్ల తెలంగాణకు ఒక ప్రత్యేక అస్తిత్వం చేకూరాయి. శాతవాహనుల నుండి అసఫ్‌జాహీలదాకా ఎన్నో రాజవంశాలు తెలంగాణను పాలించాయి. వీరి పాలనా కాలంలో ఎంతో వైవిధ్యమైన సంస్కృతి ఏర్పడడమే గాక ఆయా రాజవంశాలు ఈ నేలలోనే కలిసిపోయాయి. ఇట్లా 1956 దాకా స్వతంత్ర రాష్ట్రంగా ఉన్న తెలంగాణను 1956లో తెలుగు ప్రజలంతా ఒకే రాష్ట్రంలో ఉండాలనే ఒక సెంటిమెంట్‌తో 'ఆంధ్రప్రదేశ్' ఏర్పాటు చేశారు. ఈ విలీనాన్ని వ్యతిరేకించిన తెలంగాణ ప్రజలు ఆనాడే 'ఫజల్ ఆలీ కమీషన్' ముందు తమ భయాందోళనలను వ్యక్తీకరించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకున్న ఫజల్ ఆలీ కమీషన్ భాషా ప్రాతిపదికన తెలంగాణను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం తగదని సిఫారసు చేసింది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో సామ్రాజ్యవాద భావాలున్నాయని నాటి ప్రధాని నెహ్రూ కూడా వ్యాఖ్యానించాడు. ఇవన్నింటినీ పట్టించుకోని కోస్తాంధ్ర సంపన్న వర్గాలు, పెట్టుబడిదారులు, కమ్యూనిస్టులు తమ భవిష్యత్ ప్రయోజనాల కోసం 'పెద్దమనుషుల ఒప్పందం' పేర ఒక ఒప్పందాన్ని చేసి తెలంగాణ ప్రజలను శాంత పరిచి మొత్తానికి తెలంగాణను 'ఆంధ్రప్రదేశ్'లో విలీనం చేశారు. ఆ మరునాటి నుండే తెలంగాణ ప్రజలకు కష్టాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణేతర పెట్టుబడిదారులు, వ్యాపారులు, ఆధిపత్య వర్గాలు రాజధాని హైదరాబాద్‌కు తరలి వచ్చి తెలంగాణలోని సారవంతమైన భూములను ఆక్రమించుకున్నారు. అంతటితో ఆగక తెలంగాణ భాషను, సంస్కృతిని అవహేళన చేయడం ప్రారంభించారు. తెలంగాణ ప్రజలు నాజూకు మనుషులు కారని, భాష కూడా నాగరికమైంది కాదని, జీవన విధానం ఆటవికమైందని ఎద్దేవా చేసి మానసికంగా ఒక న్యూనతకు గురిచేయడం మొదలుపెట్టి అధికారం చలాయించడం, ఉద్యోగాల్లో నిండిపోవడం మొదలుపెట్టారు. వివక్షను, అధికారాన్ని పంటిబిగువున 12 సం॥రాలు భరించిన తెలంగాణ ప్రజలు చివరకి 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి పూనుకున్నారు. ఈ ఉద్యమంలో సుమారు 369 మంది తెలంగాణ ప్రజలు ప్రాణాలు విడిచారు. కేంద్ర ప్రభుత్వం ఆరు సూత్రాల పథకం ఒకటి ప్రవేశపెట్టి ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసింది. సరైన నాయకుడు కూడా లేకపోవడం, నాయకత్వం వహించిన నాయకులు ఉద్యమ ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వానికి తాకట్టు పెట్టడం మూలంగా తొలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఎలాంటి హామీలను, రక్షణలను పొందకుండానే కాలగర్భంలో కలిసిపోయింది.

తొలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం (1969- 1973)లో ప్రాంతీయ అస్తిత్వ చైతన్యంతో అంతగా సాహిత్యం రాలేదని ప్రచారం జరిగింది కాని లోనారసి చూస్తే చాలానే కవిత్వం వచ్చింది. కాకపోతే లబ్దప్రతిష్ఠులైన కవులు ప్రత్యేక తెలంగాణను సమర్థించకపోవడం వలన ఎక్కువగా 'సమైక్య' కవిత్వమే వచ్చింది. కాని ఆనాటి విద్యార్థులు ఉద్యమావసరంగా అద్భుతమైన ఉద్యమ కవిత్వం రాసి పత్రికలు ప్రచురించకున్నా తామే స్వంతంగా పుస్తకాలు ప్రచురించి పంచిపెట్టారు. ఇదొక గొప్ప అధ్యాయం. అట్లా వచ్చిన వాటిలో కీ. శే. కె. రుక్నుద్దీన్, జి. యాదగిరి ఈ ఇద్దరు కలసి తెచ్చిన 'తెలంగాణ విప్లవ ఢంకా' కవితా సంపుటి మొదటిది. ఎస్వీ సత్యనారాయణ, అనుముల శ్రీహరి, జగదీశ్వరస్వామి ఈ ముగ్గురు కలిసి వెలువరించిన 'విప్లవశంఖం' కవితా సంపుటి రెండవది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(4), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.11.60.7
www.ijmer.in

ఇవి రెండేగాక 'జనధర్మ' పత్రిక ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సంచికను విడుదల చేసింది. ఇంకా తొలిదశలో మేర మల్లేశం, కసిరెడ్డి, నల్ల మల్లారెడ్డి, ముచ్చెర్ల సత్యనారాయణ, ఇందుర్తి ప్రభాకర్, జి. శ్రీశైలం, రుద్రశ్రీ, పేర్వారం జగన్నాథం, టంకసాల అశోక్, ఎస్. రాంబాబు, తెన్నేటి సుధాదేవి, బాసిరి, పెరుమాండ్ల సుధాకర్, ముకురాల రామారెడ్డి, ఆచార్య నరేంద్ర, కాళోజీ, ఎం. సుదర్శన్ రెడ్డి, భార్గవ, బుయ్యా నాగరత్నం, వేణు సంకోజు, చెరబండరాజు, కె. వినోద్, ఎస్కే అశోక్‌కుమార్, కె. ప్రభాకర్, కె. భాస్కర్‌బాబు, ఎం. శేషభూషణ్‌రావు, రాజశేఖరం, గండ్లూరు పద్మనాభశాస్త్రి, వై. విద్యాసాగర్, యం. నాగరాజు, కమలేకర్ రామచంద్రజీ, ఎస్. భూమారెడ్డి, వి. మోహనరెడ్డి, సంజీవన్, జయప్రకాశ్, ఎస్. మాధవి, నవాజ్, చెరుకు సత్యనారాయణరెడ్డి, ఎం. రాజేంద్రప్రసాద్, నెల్లుట్ల కోదండరామారావు, కె. వి. రావు, ఎం. శ్రీధర్‌రెడ్డి తదితరులెంతో మంది తక్షణావసరంగా ఉద్యమ కవిత్వాన్ని రాసి ఉద్యమ భావజాలాన్ని వ్యాప్తి చేశారు.

"పోలీసు తూటాలు తూట్లు పొడిచిన గుండె
చివ్వుమని రక్తాన్ని పైకి చిమ్మిన వేళ
జై తెలంగాణయని కొన ప్రాణములతో
సవాల్జేయు మన పాప ఆర్తనాదము
వేయి స్తంభాల గుడిలోన మారుమ్రోగిందిరా
తమ్ముడా నీ శక్తి ఉడిగిపోయిందా?
నీ రక్తనాళాలు నీరసాలైనవా?
తమ్ముడా నీ గొంతు మూగబోయిందా?" –గిరి

"కుక్కా దిగు యీ గద్దెను/ఎక్కించెద యోగ్యునొకని
ఎక్కడ నీ స్వస్థలమ్ము/ఎక్కడ యీ అధికారము" – కె. రుక్నుద్దీన్

"మోసమేదో జరగబోతోంది నా మనసేదో శంకిస్తోంది
మెలకువతో నుండు మిత్రుడా నా తెలంగాణ మిత్రుడా
భాయీ భాయీ అంటూ చేయి చేయి కల్పుతున్నారు
మనదొకటే లక్ష్యం ప్రత్యేక రాష్ట్ర మంటున్నారు
తేనె పూసిన కత్తిలా తెరమాటున నాటకాలాడుతున్నారు
జంట నగరాల్లోని జుంటి తేనియల్ని జుర్రుకుందామని
ఏదో ప్లానులో నున్నారు ఫ్రీ జోను కావాలని ఏదో
బోనులోకి దించుతున్నారు" –కె. వి. రావు

నివురుగప్పిన నిప్పులా కాలపు పుటల్లో ఒదిగిపోయిన తెలంగాణ ఉద్యమం మళ్లీ 1996 నుండి రాజుకోవడం మొదలైంది. ఎంతో మంది సాహిత్యకారులు, సామాజిక ఉద్యమకారులు, కళాకారులు, విద్యార్థులు, ఉద్యోగులు ఉద్యమ భావజాలాన్ని ఊరూరా తీసుకుపోవడానికి శక్తి వంచన లేకుండా పనిచేసి ఉద్యమాన్ని గ్రామ గ్రామాన

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.60.7
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(4), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

విస్తరింపజేశారు. దశాబ్దాలుగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరిస్తూ అనేక పుస్తకాలను ప్రచురించి, సమావేశాలను నిర్వహించి ఎంతో మందిని ఉద్యమంలోకి తీసుకురావడం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో 2001లో కల్వకుంట చంద్రశేఖర్‌రావు (కె.సి.ఆర్.) 'తెలంగాణ రాష్ట్ర సమితి'ని ఏర్పాటు చేయడం తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఒక గొప్ప మూలమలుపు. క్రమంగా తెలంగాణ పునరుజ్జీవనోద్యమం ప్రారంభమైంది.

తెలంగాణ ఆత్మగౌరవ నినాదంతో అన్ని ప్రజా సమూహాలు, రచయితల సంఘాలు, వృత్తి సంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు ఉద్యమంలోకి రావడం మొదలైంది. రాజకీయంగా ఎన్నో ఎత్తులు, పైఎత్తులు, సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్, వంటావార్పు, మానవహారాలు, కె.సి.ఆర్. ఆమరణ నిరాహార దీక్ష, శ్రీకృష్ణకమిటీ... ఇత్యాది ఎన్నో పరిణామాల అనంతరం ఎట్టకేలకు 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. దశాబ్దాల వరాయి పాలన విరగడ అయింది. స్వయం పాలనలో తెలంగాణ బంగారు తెలంగాణ దిశగా దూసుకుపోతోంది.

మలిదశ తెలంగాణ ఉద్యమం (1996–2014)లో ఈ ప్రాంతీయ చైతన్యం ప్రజల నరనరాన పాకిపోయి ప్రతి రెండవ వ్యక్తిని కవిగా తయారుచేసిందంటే అతిశయోక్తికాదు. ఈ దశలో 'తెలంగాణ రైటర్స్', 'తెలంగాణ సాంస్కృతిక వేదిక', 'తెలంగాణ రచయితల వేదిక' 'సింగిడి –తెలంగాణ రచయిత సంఘం', 'తెలంగాణ విద్యావంతుల వేదిక'లాంటి రచయితల సంస్థలు ఏర్పడి విస్తృతమైన ప్రాంతీయ అస్తిత్వ సాహిత్యాన్ని సృష్టించారు. అందులో కవిత్వానిది పెద్దపీఠ. పొక్కిలి (2002), మత్తడి (2002), వల్లుబండ (2010), 'దిమ్మిస' (2011), 'ఓయుద్ధం' (2011), మునుం (2012), జిగర్, 'క్విట్ తెలంగాణ' లాంటి మైలురాళ్లలాంటి కవితా సంకలనాలేగాక సుంకర రమేష్ సంపాదకత్వంలో వెలువడిన తెలంగాణ కవిత్వ వార్షిక సంచికలు కూడా ఎంతో తెలంగాణ ఉద్యమ కవిత్వాన్ని రికార్డు చేశాయి. ఈ దశలో కొన్ని వేల మంది తెలంగాణ కవులు స్వరాష్ట్ర కాంక్షతో కవిత్వం రాశారు.

"రెండున్నర జిల్లాలదె/దండి భాష అంటు చాటి
తక్కినోళ్ల నోళ్ళు యాస/తొక్కి నొక్కి పెట్టి వుంచి
రెండున్నర జిల్లాల/చదువుకున్న కుటుంబాల
రెండు మూడు తెగలోల్లదె/'ప్రామాణిక భాష' అని
శిష్టుల వ్యావహారికమని/అందరి తలపై రుద్దితే
ఎక్కడి న్యాయం అంట" –కాళోజీ

తెలంగాణ భాషమీద కాళోజీ చేసినంత గొడవ ఇంకెవ్వరూ చేయలేదేమో! ఉభయగోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వారే ముందుగా పత్రికలు పెట్టి, సినిమా రంగంలో అడుగుపెట్టి, టీవీ ఛానళ్లు పెట్టి వాటిలో అంతా వారి భాషనే ఉపయోగిస్తూ ఇదే ప్రామాణిక భాష అని ప్రచారం చేయడాన్ని తెలంగాణ కవులు, రచయితలు మొదటి నుండి తప్పుపట్టారు. చివరికి రేడియోలో కూడా ఈ రెండున్నర జిల్లాల భాషే వాడి తెలుగంటే ఇదేనేమో, మిగతా ప్రాంతాల తెలుగు భాష కాదేమో, లేక నాజూకు భాష, నాగరిక భాష కాదేమోననే ఒక భ్రమను కలిగించి సాంస్కృతికంగా పెద్ద దెబ్బతీశారు ఆంధ్రులు. ఈ వివక్ష రాను రాను ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి పాదులు వేసింది. చివరికి లక్ష్యాన్ని చేరుకొని స్వయం పాలనలో కొనసాగుతోంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(4), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

"మాటకు రంగులద్దిన మాయలోడా
నీ కొంచెపు తనానికి
నా మాట మంచం పట్టింది గదరా
దోసెడు రక్తమిచ్చి బతికిచ్చుకుంటా నా మాటను" –డా. నందిని సిధారెడ్డి

పాలకుల భాషనే పాలితుల పైన రుద్దిడం మొదలైనపుడు క్రమంగా అధికారంలో ఉన్న వాళ్ల భాషే గొప్ప భాషగా, మర్యాదస్తుల భాషగా చలామణి అవుతుంది. మిగతా వాళ్ల భాషను నిమ్నీకరణం చేసి, హీనీకరణ చేసి మెల్లగా వాళ్ల మెదళ్లపై ఆధిపత్యం చలాయించుతారు. ఇలా న్యూనతకు గురి చేసి అధికారాన్ని స్థిరపర్చుకుంటారు. ఇదొక మానసిక దాడి. ఏ ప్రాంతానికైనా భాషే నిజమైన అస్తిత్వం. మొదట భాషను గుంజుకుంటే మెల్లమెల్లగా అన్నింటిపైనా అధికారం వచ్చేస్తుంది.

"కోస్తా ఆంధ్ర...
ఒక మారుమూల పల్లెటూరు
ఈ టి. వి. చూస్తూ ఒక చిన్న పిల్లాడు
చాలా చిన్న ప్రశ్న
'బాబు పెద్దయ్యాక నువ్వేం అవుతావు?'
'డాక్టర్
లాయర్
ఇంజనీర్
ఫిల్మ్‌స్టార్, క్రికెటర్
నే తల్చుకుంటే ఏదైనా కాగలను
ఉత్తర తెలంగాణ
ఒక మారు మూల పల్లెటూరు
పరిగె ఏరుకుంటూ పాలబుగ్గల జీతగాడు
చాలా పెద్ద ప్రశ్న
'బాబూ! పెద్దయ్యాక నువ్వేం అవుతావు?'
నక్సలైట్
ఇన్‌ఫార్మర్
కొరియర్
అసలు బతికుండాలి కదా
ఏదయినా కావడానికి" –వంశీకృష్ణ

రాష్ట్ర విభజన ఎందుకో పై రెండు దృశ్యాలు చూస్తే మనకు చాలా సులభంగా అర్థం అవుతుంది. కోస్తాంధ్రకు, తెలంగాణకు ఎంత తేడా ఉంది? లోకం మాయ తెలియని పిల్లల ఆలోచనా విధానంలో ఎంత వ్యత్యాసం ఉంది?

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.60.7
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(4), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

సంవత్సరానికి మూడు పంటలు పండించి పిల్లల్ని ఇంగ్లీష్ మీడియం చదివించి వాళ్లను ఏ రంగంలోనైనా ఉన్నత స్థానం నిలబెట్టే స్తోమత కోస్తాంధ్రది. కాని తెలంగాణ పరిస్థితి అలాంటిది కాదు. ఏటా ఒక పంట పండితే గగనం. అందుకే పిల్లలు బడి మానేసి పశువులను కాయడానికి పోతుంటారు. నిరుద్యోగం తరిమేస్తుంటే ఇక్కడి పిల్లలు ఎర్రజెండా పట్టుకొని నక్సలైట్లుగానో, కొరియర్లుగానో, ఇన్‌ఫార్మర్లుగానో ఎదిగి చివరికి ఏ తుపాకీ గుండుకో అన్యాయంగా బలవుతుంటారు. 1970ల నుండి 1990ల దాకా ఇదే పరిస్థితి.

తెలంగాణ సంస్కృతి ఔన్నత్యం మీద, ఆ సంస్కృతిని అణచివేసిన విధానం మీద, భాషాపరమైన హేళన మీద, మోసపోయిన తెలంగాణ ప్రజల మీద, నీళ్ల దోపిడి మీద, నిధుల దోపిడి మీద, తెలంగాణ తల్లి మీద, రాష్ట్రసాధన మీద, హైదరాబాద్ మీద, అమరవీరుల స్మృతి మీద, ఆత్మహత్యల మీద, ఉస్మానియా విశ్వవిద్యాలయం యుద్ధం మీద, వినిర్మాణం మీద కొన్ని వేల కవితలు వచ్చాయి.

సాటి తెలుగు ప్రజలు ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడుతుంటే సీమాంధ్రలోని కొంత మంది కవులు సమైక్యరాగం ఆలపించారు. కాని పీడితుల వైపు నిలబడాలన్న సోయి ఉన్న కొంత మంది సీమాంధ్ర కవులు మాత్రం తెలంగాణ ఉద్యమానికి తమ సంఘీభావం ప్రకటించారు. ఈ నేపథ్యంలో డా॥ కోయి కోటేశ్వరరావు సంపాదకత్వంలో 'కావడి కుండలు' అనే కవితా సంకలనం వెలువడింది.

> "ఆకలి పేగు వేరు కుంపటి కోరడం అద్భుత చారిత్రక సందర్భం
> కనిపించని విభజన రేఖలు కలాల కొద్దీ రాశారు కదా
> కనిపించే ఒక్క విభజన రేఖ గీయడానికి మాత్రం
> వేళ్లు కాళ్ళు దేహం దేశం వణికి చస్తున్నాయ్ దేనికో" –పైడి తెరేష్‌బాబు

తమ ప్రాంతాన్ని తామే పాలించుకుంటామంటే ఏ ప్రాంతపు ప్రజలకైనా స్వాతంత్ర్యం ఇవ్వాల్సిందే. కుళ్లిపోయిన సమాజాన్ని అనేక విభజనరేఖలతో విభజిస్తాం. కాని ఏండ్ల నుంచి స్వరాష్ట్రం కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షను మాత్రం గౌరవించకుండా నిర్లిప్తంగా ఉన్నాం ఎందుకని కవి ప్రశ్నిస్తాడు. ఏ స్వార్థపుశక్తులు ఆపుతున్నాయో గమనించాలని కూడా హెచ్చరిస్తాడు.

> "నువ్వు పురిటి బల్ల ఇవ్వనంత మాత్రాన
> పురుటి నొప్పులు ఆగవు
> వాలుతనం లేదని దూకే జలపాతం ఆగదు
> అగ్ని చెప్పులు తొడుక్కున్న పాదాలకు
> ఇక కాలిబాటల అవసరం లేదు" –షేక్ కరీముల్లా

కాలం డిమాండ్ చేసినపుడు ఏ ఆకాంక్షనైనా నెరవేర్చి తీరాలని, అదే విజ్ఞత అని చెప్తాడు కవి. ఇలా ప్రత్యేక తెలంగాణ ఉద్యమ తొలి, మలి దశల్లో వచన కవిత్వం ఎంతో విస్తృతంగా వచ్చింది. కవులు, కళాకారులు, ఉద్యమకారులు, రాజకీయ పోరాటం.. ఎన్నో శక్తుల సామూహిక విజయం ప్రత్యేక తెలంగాణ. రాష్ట్రకల సాకారం అయి దశాబ్ద కాలం గడిచిన తరువాత ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే సగటు తెలంగాణ ప్రజల గుండె ఎంతో ఉద్వేగంతో ఉప్పొంగిపోతుంది. ఒళ్ళంతా గగుర్పొడుతుంది. ఒక చారిత్రక పోరాట సమయంలో తెలంగాణ కవులు పోషించిన మహత్తర బాధ్యతను తలుచుకుంటూ పొంగిపోతారు.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.60.7
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(4), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

**ఆధార గ్రంథాలు**

1. 1969–1973 తెలంగాణ ఉద్యమ కవిత్వం – సం. డా॥ సంగిశెట్టి శ్రీనివాస్, డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి
2. మునుం – సం. వేముగంటి మురళీకృష్ణ & ఇతరులు
3. నాలుగు దశాబ్దాల కవిత్వం – డా॥ నందిని సిధారెడ్డి
4. కావడి కుండలు – సం. కోయి కోటేశ్వరరావు
5. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కవిత్వం – డా॥ వెల్దండి శ్రీధర్
6. క్విట్ తెలంగాణ – సం. స్కైబాబ